Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

ఆదినారాయణశాస్త్రి, పంచాగ్నుల

శ్రీ వేమనయోగి జీవితము

చెన్నపురి, 1917

Record no. 807

Ādinārāyaṇaśāstri, Pañcāgnula

Śrī Vēmanayōgi jīvitamu

Cennapuri, 1917

Record no. 807

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

ఆదినారాయణశాస్త్రి, పంచాగ్నుల, 1890-1951.

శ్రీ వేమనయోగి జీవితము / బ్రహ్మశ్రీ పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారిచే విరచితము.- చెన్నపురి : వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్, 1917.

37 p. ;17 cm.

Record no. 807

Ādinārāyaṇaśāstri, Pañcāgnula, 1890-1951.

Śrī Vēmanayōgi jīvitamu / brahmaśrī Pañcāgnula Ādinārāyaṇaśāstrigāricē viracitamu.- Cennapuri : Vāviḷḷa Rāmasvāmiśāstrulu aṃḍ Sans, 1917.

37 p. ;17 cm.

Record no. 807

35 mm microfilm

Image placement: IA IIA IB IIB   Date filming began:

974

జీవిత చరిత్ర

శ్రీ వేమనయోగి జీవితము

Sl.No: 3974

Acc.No: 25623

శ్రీ రస్తు.

శ్రీ వేమన యోగి జీవితము.

బ్రహ్మశ్రీ, పంచాగ్నుల. ఆదినారాయణశాస్త్రిగారిచే

విరచితము.



SC. No: 394
Acc. No: 25623

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్సు వారిచే

ప్రకటితము.

1917.

All Rights Reserved.

శ్రీ రస్తు.

శ్రీ వేమనయోగిజీవితము.

బ్రహ్మశ్రీ, పంచాగ్నుల. ఆదినారాయణశాస్త్రిగారిచే

విరచితము.

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులుఅండ్‌సన్స్ వారిచే

ప్రకటితము.

1917.

All Rights Reserved.

PRINTED BY

V. RAMASWAMY SASTRULU & SONS,

AT THE AUDI SARASWATY NILAYA PRESS,

69, MALAYAPERUMALL STREET, MADRAS.--1917.

శ్రీరస్తు.

శ్రీవేమనయోగిజీవితము.

మహానుభావుల చరితములు అప్రతిమానవిరాజితములు, వానివైభవముఁ జెప్ప నలవిగానిది. అందలి యభిప్రాయములు సాధారణముగా నందఱికిని బోధపడునవి కావు. ఇట్టిమహానుభావులు నూటికి కోటికి యొక్కరైన నుండుట యరుదు. ఎచ్చటనైన మనము చేసిన పుణ్యముకొలఁది లభించిరేని యట్టివారినే ముందు పూజింపవలయును. వీరుఅందఱివలె సామాన్యమనుష్యులలో జేర్పతగినవారు కారు. ఇట్టివారు భూలోకమున జనించి మహాకార్యముల ననేకములను జేసి జనుల తరింపఁజేయుదురు. తత్త్వము నుపదేశించెదరు. వీరు కేవలము ఈశ్వరాంశసంభూతులై పుట్టెదరు. ఏదేశముననైనగానీ ఏకాలముననైననుగానీ దాంభికులు కొందఱు బయలుదేరి ప్రజలను, అసత్యమతమునందును అబద్ధపు జాతులయందును నెట్టి వంచించి దారిజూపక స్వకీయులనియైన నాలోచింపక బాధించుచుండుట సహజము. అట్టిసమయమున భగవంతుని యనుగ్రహముచే తదంశమున జనించి అసత్యబోధకములగు జాతిమతముల మాపు

నడఁగించి ధర్మమును నిలువఁబెట్టెను. ఇదియే నిజమగుధర్మము. ఈధర్మమునే మహాభారతయుద్ధసమయమున నర్జునుఁడు హింసకు భయంపడి మూర్ఛపడియున్నప్పుడు కృష్ణభగవానులు, ఆయనకు శ్రుతులయందలి గీతావాక్యముల నుపదేశించుచు "పరిత్రాణాయసాధూనాం వినాశాయ చ దుష్కృతాం,ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే" అని చెప్పెను. "ఓ అర్జునుఁడా! సత్పురుషులను రక్షించుటకును దుర్మార్గులను శిక్షించుటకును ధర్మమును నిలువబెట్టుటకును ప్రతియుగమునందును నవతారము నెత్తుచున్నాను." అని దీనికి తాత్పర్యము. ప్రకృతము మన వేమనకవిగారు అట్టిభగవదవతారములలో జేర్పఁదగినవాఁడు.ఈయన పదునైదవశతాబ్దములోనివాఁడు. రెడ్లు అనునాలవజాతివా రగు శూద్రజాతిలో జేరినవారు.

వేమనస్థలకాలాది నిర్ణయము.

వేమన్న యన నెవ్వరినో సాధారణముగా చెప్పు "కామన్నమల్లన్నలఁ" బోలె తలంపవలదు. ఈమహానుభావుఁ డాగర్భశ్రీమంతుఁడు మహారాజుకూడను. వీరిది రెడ్లవంశము. ఆంధ్రదేశమును పాలించిన రెడ్లరాజులు కొందఱు అద్దంకిని రాజధానిగా చేసికొనియు మఱికొందఱు కొండవీటిని రాజధానిగా చేసికొనియును పాలించిరి.ఇఱు తెగలలోను వేమనయను

పేరు గలవా రుండిరి. ఇఱువురును కోమటివెంకారెడ్డి వంశీయులే అయినను అద్దంకినేలిన వేమభూపాలుఁడు వేమనయోగికంటె భిన్నుఁడు. అద్దంకివేమన చరితమునే అభినవబాణుఁ డనువాఁడు "వేమభూపాలచరితము" నుపేరున సంస్కృతమున గద్యకావ్యముగా రచించెను అందద్దంకిరాజులవంశవర్ణనగలదు, దానిలో మనవేమనకవినిగాని ఈయన జీవితమును గూర్చినసూచననుగాని తుదకుశతకపుప్రస్తావనఁగాని సూచించి యుండలేదు. అందువలన మనవేమన అద్దంకివేమన కాఁజాలఁడు. కొండవీడులో నున్న వేమనయే కావచ్చును.శతకములోకొన్నిపద్యముల భావానైఖరిని బట్టిచూడఁగా ఈయంశము దృఢమనియే తేలుచున్నది. కొండవీటిరెడ్లు పదునైదవశతాబ్దపువారని యనేకశాసనములయు చరిత్రకారులయు అభిప్రాయమై యున్నది. కావున మన వేమనకవియును కొండవీటిరెడ్లవంశమున జనించినవాఁడును, పదునైదవశతాబ్దమువాఁడే యగును.

వేమనగ్రంథమును చేయుటకు కారణము.

వేమనగ్రంథమును చేయుటకు అనేకులనేకములను కారణములనుగా చెప్పెదరు. అందుఁ గొన్ని పిట్టకథలు, మఱికొన్ని సంస్కృతభాషలో కాళిదాసుపైనను భర్తృహరిపైనను గలిగినట్టి రంకుబొంకు కథలు, ఇంకగొన్ని హిందీభాషలో తులసీదాసుని

కారోపించిన రీతిని యమాయికత్వసూచకములు మఱియును గొన్ని బంగాళీలో ఠకుర్ జీయందు బెట్టి నట్లు మహత్త్వమును చూపునవి. ఇట్లు పెక్కులు గలవు. వీనినన్నిఁటిని నమ్మినయెడల నిజమగుచరిత్ర జ్ఞానమునకు భంగముకలుగును. కావున సాధ్యమైనంతవఱకు అట్టివానిని విమర్శించి నిజములగు కథల నేర్పఱుచుట జీవితలేఖకునకు ముఖ్యమగు కార్యము. అట్టిదానిని కూర్చుటకు గవికృతములగు గ్రంథములు ఆధారములగును. మనవేమన రచించినయితరగ్రంథములు ఏవియును లేవు. కూడినవఱకు వేమన గ్రంథమునుండియే అట్టివానిని వెదుక వలయును. వేమన తనగ్రంథమును సుబోధకమును ఇంపుజనింపునదియు నగు శైలిలో వ్రాసెను. ఆవ్రాయుటలో నెన్నియో విషయములను దురవగాహములైనవానిని సులభముగా వ్రాక్రుచ్చెను. నిజముగా పైనుదహరించిన భర్తృహరి తులసీదాసు మున్నగువారియొక్క "నీతిశతకము, వినయపత్రిక" మొదలగు గ్రంథములు లోకమునకు వినయవిధేయతలను సత్యమతస్వరూపమును నీతిని బోధించుటకే పుట్టినవి. మనవేమనకవిగారి గ్రంథజననము గూడనందులకే. దొఱకినంతలో వేమనపద్యములనన్నిఁటిని విమర్శించి చూడ పెక్కులు "తత్వమార్గమునకు" అనగా నిజమగు వేదాంతవస్తువును బోధించుటకు సంబంధించి

నవి గలవు. ఒకపర్యాయ మితరమతముల ననఁగా రామానుజాదిమతముల నిందలును గలవు. వీనిని బట్టి చూడ మనవేమన శైవుఁడని తెలును. శైవుడన్నంతమాత్రముచేత లింగధారణము ముద్రలునతనికి గిట్టవు. ఇట్టివానిని ఎక్కువగా నిందించి యున్నవాఁడు. వీనియన్నిటికంటెను పెక్కుచోట్ల నామములను వానిని ధరించినవారిని నిందించి యుండెను. వీఁటినినన్నిటినిఁ బట్టిచూచినను "మొత్తముమీఁద నీమహానుభావుఁడు చెప్పిన తత్త్వవిషయము త్రిమతములలో దేనికి సంబంధించియుండును" అని విమర్శించినను, శివభక్తిప్రధానముగా గఁసాత్వికుఁడగు నద్వైతియని బోధపడును. 15 వ శతాబ్దపు చరిత్రములు గూడ నాకాలమున రామానుజమత ప్రాబల్యమును తదుపశమనమునకై శైవమతవిజృంభణమునుసూచించుచున్నవి. ఆపదునేనవశతాబ్దములో "వాఁడుపీఁడనక" యందఱును అసత్యమతముల నవలంబించి చెడిపోవు చుండుటచేత వేమన భర్తృహరిమొదలగు వారివలెనే నయమున భయమున ప్రజలకు నీతిని మతమును నేర్పుటకై అతిసులభశైలిలో నీపద్యములను రచించి వెలయించెనని తెలుచున్నది. సత్యాన్వేషణబుద్ధితో విమర్శించిన బుద్ధిమంతులీవిషయముల నొప్పికొనకపోరు.

అయినను లోకములోని కథలలో వేమన్నగారికి

గ్రంథకరణమునకు కారణములుగా చెప్పెడివానిలో నివి, చక్కఁజేసి వాస్తవములను నభిప్రాయముచేత కాకపోయినను చదువరుల కొకవిధమగు నానందమును గొలుపఁగలవను నూహతో నొకటిరెండిఁటిని ఈక్రిందపాఠకుల కుపాయనములనుగా చేయుచున్నాను. వేమనపద్యములను గూర్చి కవితావిషయమును గూర్చి "ముద్దులు మూటగట్టెడి మధుర శైలితో నింపుగారచనఁ జేయఁబడినది" అనుటకంటె ఎక్కువచెప్పఁ బనిలేదుగదా!

1-వ కథ.

ఆంధ్రదేశమును పదునాల్గవశతాబ్దమునుండి పదునైదవశతాబ్దమునఱకు రెడ్లు పాలించియుండి రనుట చరిత్ర చర్వణము. అట్లు పాలించినవారిలో కొందఱద్దంకిని ప్రధాననగరమునుగా జేసికొనియును, నికఁ గొందఱు కొండవీడును ముఖ్యపట్టణముగా జేసికొనియును మఱియుఁ గొందఱు రాజమహేంద్రనగరమును రాజధానినిగా జేసికొనియును త్రిలింగదేశమును పరిపాలించుచు వచ్చుచుండిరి. ఇట్టి రెడ్డివంశమునందు జనించిన మనవేమనకు మొదటిపేరు వేమారెడ్డిగారు. ఈయన కొండవీటిసీమ కధిపతి యగు కొమరగిరి వేమారెడ్డి ప్రభువుల కొమరుఁడు. ఈయనజనని మల్లమ్మారాణిగారు. ఈయన తండ్రికి మూఁడవకొమరుఁడు. ఇతని పెద్దయన్న పేరు కోమటి

పెంకారెడ్డి. వేమనవంశీయులందఱును పంటరెడ్ల తెగలో జేరినవారును శైవమతాభినివేశము గలవారలునై యుండిరి. పంటరెడ్ల యాస్థానకవులే గదా! మన యాంధ్రభాషాప్రపంచమున ననుపమానపాండిత్యప్రతిభాశాలురని ప్రసిద్ధిజెందిన శ్రీనాథ భాస్కరాదికవులు.

కోమటివేమన్నకథ.

వేమారెడ్డివంశమునకు మూలపురుషుఁడు దొంతి అలియరెడ్డి యనువారు, ఈయన ఆకాలములో ననుముకొండయందు నివసించుచు వ్యవసాయముఁ జేసికొని సామాన్యుఁడగు కర్షకునిబోలి జీవించుచున్నను ధనికుఁడనియే పేరొందెను. ఈయలియరెడ్డిని గూర్చి జనులిట్లు తలంచుట కొకకారణముగా నీక్రిందికథను చెప్పెదరు. మున్నొకప్పుడు వేమన్న యనుపేరుగల కోమటి యొక్కఁడు యాత్రార్థియై శ్రీశైలమునకుఁ జని భ్రమరాంబికా మల్లేశ్వరుల సేవలొనర్చుకొని కొంతకాల మచట నివసించెనట! శ్రీశైలపర్వతము అరణ్యమధ్యమునం దుండుటచేత యాత్రికు లెప్పుడనిన నప్పుడచ్చోటికి బోవరు సంవత్సరమున కొకతూరి మహాశివరాత్రికాలమున దర్శనార్థులై ప్రజలు గుంపులుగుంపులుగా గూడి యడవిజంతువుల వలని బాధలేకుండ కట్టుదిట్టములను చేసికొని పోవుచుందురు. మనకథలోని కోమటి

వేమన్న యాత్రకు పోయి ఉత్సవ మంతయును సమాప్తమై వచ్చిన యాత్రికు లందఱును మఱలి స్వగృహములకుఁ బోయినను ఇతఁడుమాత్ర మట నుండి పోకయుండుటఁ గని యచ్చటి యర్చకుఁడు సందేహముఁ జెంది "యాత్రికులందఱు వెడలిపోయినను ఈయడవిలో నొంటరిగా నీవెందులకుంటివి? అని యడిగెనఁట. అందునకు కోమటివేమన్న ఒక సంవత్సరమిటనుండ తలఁపుగొంటినని సరి నీవుండ వచ్చును కాని దేవాలయమున కుత్తరపుదిక్కునకు మాత్రమెప్పుడును బోకూడదని యర్చకుఁడు పలికెను. అటుతఱువాత నొకనాఁడు కోమటివేమన్న తనలో తాను ఈదేవలుఁడు నన్నుత్తరమునకు బోవద్దని యనుటకుఁ గారణ మేదియైన నుండనోపును; అదికనుఁగొనియెద ననినిశ్చయించికొని అడవిలో పోయిన త్రోవను గుర్తుపెట్టికొనుటకై తనచెఱఁగున నున్న నువ్వులను దారి కిరుప్రక్కలను చల్లుకొనుచు పోయి అక్కడ కొన్నిరోజులుండి పరిశోధించి యచ్చట పరసవేదియుండుటను తెలిసికొని మఱునాఁడు రెండు కుండలను సంపాదించికొని కావడి గా నమర్చికొని పరసవేదిని నింపుకొని ఇతరులకు తెలియకుండ పైని గడ్డిగాదముఁ గప్పికొని యనుముకొండకు చేరి రాత్రిసమయ మగుటచేత దొంగలబాధకు భయంపడి అలియరెడ్డి యింటికి పోయి 'ఆయనవలన ఆరాత్రి

యచ్చటబరుండుట కనుజ్ఞనొంది పసులకొట్టములో కావడిఁదింపి భోజనముసేయఁ జేరువనున్ననొకపూటకూటింటికిఁ బోయెనఁట. ఇంతలో అలియరెడ్డి పసుల కొట్టమునకు వచ్చి తళతళమెఱయుచుండుటను కనుఁగొని పరిశీలించి పరసవేదియని తెలిసికొని ఆకుండలను జాగ్రత్తజేయించి కోమటి వచ్చులోపల కొట్టమునకు నిప్పంటించెనఁట. తఱువాత కోమటి భోజనముచేసి వచ్చి కొట్టము ముట్టికొని మండుచుండుటను చూచి నిర్భాగ్యుఁడనగు నాకు పరసవేది యంటునా?యని విచారపడుచు దానిపై యాసను వదలుకొనలేక యామంటలోఁ బడి మడిసెనఁట. ఆపిమ్మట కోమటి పిశాచమై పీడలు చేయుండ నలియరెడ్డి మ్రొక్కులు మ్రొక్కికొని ముడుపులు కట్టుకొని అతనిరూపమున బంగారు ప్రతిమను చేసి పూజించి యెట్టకేలకు ఆపిశాచపుకోమటిని తృప్తినొందించి ఇఁకమీఁద తనకుఁగల బిడ్డలకందఱికి వేమన్నపేరు బెట్టెద నని ప్రస్తుతమున తనకొడు కగు పుల్లారెడ్డికి పుల్లయ వేమారెడ్డి యనిపేరుపెట్టెనఁట. కథముగిసినది. ఇది వేమనవంశమునకు మూలపురుషుఁడగు నలియరెడ్డిని గుఱించినది. వేమనవంశీయులు ధనికులు అని చెప్పుటకో ఏమొ? అలియరెడ్డిపై నిట్టికథ కల్పితమైనది.

ఆదొంతి అలియరెడ్డి1323వసంవత్సర ప్రాంతమున

ననుమకొండ నేవోకొన్నికారణములచే వదలి కొండవీడున నుండి కాలధర్మము నొందెను. అటుపిమ్మట పుల్లయవేమారెడ్డి స్వతంత్రుండై కొండవీడునకధిపతియై పల్నాడు సీమలోని కొంతభాగము నాక్రమించికొనియెను. ఈయన చాల ధర్మాత్ముఁడట. 108 శివాలయములనుగట్టించి నిత్యనైవేద్యదీపారాధనల నేర్పఱచెనఁట, షుమారు 12 సంవత్సరములు రాజ్యముఁజేసి కైవల్యము జేరెను. ఇతనికి అనపోతవేమారెడ్డి యని తమ్ముఁ డొకడుండెను. పుల్లయవేమారెడ్డి తఱువాత నీయన రాజ్యమున కధిపతియై వృద్ధినొందించి కొండపల్లిలో కోటనుకట్టించినట్లును, కొండవీఁడు, అద్దంకి రాయచూరులను గూడ పరిపాలించి నట్లు గూడ అమరేశ్వరములోని యొకశాసనమువలన తేలుచున్నది. అనపోతవేమారెడ్డి పరిపాలనకాలమునఁగూడ నొక చిత్రకథ జరిగినదని జనులవాడుక.

2. అనపోతవేమారెడ్డినిగూర్చినకథ.

ఈయన పోతవేమారెడ్డి ప్రభుత్వము చేయుకాలమునందు కొండవీటికొండపైని నొకగోసాయి నియతాత్ముఁడై యుండెను. ఆతనికిప్రతిదినమును నొకగొల్లఁడు పాలఁగొనిపోయి సమర్పించుచుండెడివాఁడట. ఒకరోజు గోసాయి చాలదయగలవాని వలె యాగొల్లవాని చేరఁబిలిచి "దినమును నాకెందులకు బాలనిచ్చు

చున్నావు? ఇందువలన లాభమేమి మానుకొమ్మని మందలించెను. గొల్లఁడును "నేను కోరిక లేకయే మీకుఁ బాలిచ్చుచున్నా"నని మాఱుపల్కి తనపూన్కిని విడనాడక పాలను సమర్పించుచునే యుండెనఁట. ఇట్లు కొన్నిదినములు గడచెను. ఒకదినమందు యథాప్రకారముగా పాలను కొని తెచ్చిన గొల్లనిఁ బిలిచి "యోరీ! నిన్నుఁ జూడ నాకు జాలిగలుగుచున్నది. నీకు మేలుచేయవలయునని తలఁచితిని నేను చెప్పినట్లు చేయుదువా? "యని యడిగెను. గొల్లండునువల్లెయనెను. గోసాయి తనకెదురుగా నొకమానిసిలోతున గోతి నొకదానిని త్రవ్వ వాని కాజ్ఞాపించె. గొల్లం డట్లులే చేసెను. ఆపిమ్మట ఎండిన కట్టెలను చిదుగులను నందుఁజేర్చి నిప్పంటించి భగభగమనిమండుచున్నసమయమున నా గొల్లనిప వేవిమాటల నిష్టగోష్ఠిగా చెప్పుచు వాని నాగోతఁ బడద్రోయఁ బ్రయత్నించె నఁట. అందుపై నిరువురకును నెట్టుకొనుటలు జఱిగినయవి చివరకు గోసాయినే గొల్లఁ డామంటలోఁ బడనెట్టి పాఱిపోయెను. గోసాయి నీఱయ్యెను. మఱురోజు గడచిన తఱువాత గోసాయి యేమయ్యెనో? చూతముగాక యనుకొని గొల్లఁ డచ్చటికి పోయి నాగోతియందు చూచును గదా! ఎంతవింత? గోసాయి గోడగడ్డలై ఎక్కడపోయెనో కాని యాస్థానమున మనుష్యుని యంతంత

పొడవుగల రెండుబంగరువిగ్రహము లచ్చట పెట్టి యుచుండెను. వాఁడును ఏరికిఁ దెలియనీక తాను రహస్యముగా వానినింటికి గొని తెచ్చి దారిద్ర్యకారణమున దినముల వేరిట ఆబంగారువిగ్రహముల కాళ్లు వ్రేళ్లు చేతులు మొదలగు నవయవములను తెగనఱికి అమ్ముకొనుచుండ నెట్లో తెలిసికొని మనయనపోతవేమారెడ్డిగారు "రత్నహారీతుపార్థివః" యనున్యాయానుసారియై వానిని బొక్కసముఁ జేర్పించెకొనెనఁట, ఈయన తఱువాత మన శ్రీనాథాదికవికల్పకముల కాలవాల మగునన వేమారెడ్డి కొంతకాలమును ఈతనికుమారుఁడు కొమరగిరివేమన్న కొంతకాలమును రాజ్యముఁ బాలించిరి. అప్పటినుండి యనగా కోమటివేమన్నను చంపినప్పటనుండి వెల్లడిగా నతని పెద్దకొమారునకు కోమటివెంకారెడ్డి యనిపేరుంపబడియెనఁట.

వేమనయోగి వెలయాలిపై రోయుట.

ఈకోమటి వెంకారెడ్డియును మనవేమనయోగియును నన్నదమ్ములు. వెంకారెడ్డిగారు రాజ్యపాలనము జేసి చన్నరాజులకంటె మిన్నయనియును, ప్రజాపక్షపాతి యనియును ధర్మస్వరూపుఁడనియును పేరుగాంచినవాఁడు ఈయన కొంచెమించుగాఁ బదుమూఁడవశతాబ్దాంతమున సింహాసనాసీనుఁడై 14 శతాబ్దమున, ప్రథమభాగమున నుత్తమలోక సాయు

జ్యము నొందెను. ఇట్టిసమయములో ప్రకృతచరితమునకు సంబంధియగు కోమటివేమారెడ్డిభార్య నరసాంబ. ఈమె యమేయప్రభావ సమన్వితయగు పతివ్రత గుణవతియు నైయుండెను. రాజ్యపాలన భారమును వెంకారెడ్డివహించెను. ఇతనితమ్ముఁడును మన కథానాయకుఁడు నగు వేమన్నగారు ఇల్లువాకిలి, పిన్నపెద్ద, కష్టముసుఖము అనువిషయముల నించుకయైన యోచింపక తనయిచ్చవచ్చినట్లులు అల్లరిచిల్లరవాండ్రతో చేరి తిరుగుచు పెండ్లిపేరంటమును వదలుకొని ప్రమత్తుఁడై యుండి కొన్నిదినములకు ఒకబోగముదాని నుంచికొని దానితో నిష్టగోష్ఠి ననుభవించు చుండెనఁట. సరి. ఇకపైని చెప్పవలసిన దేమియున్నది, అసలే వెలయాలు అందునను ధనపిశాచి అచ్చటను రాజే బొజఁగు అయినచో నాతని రాఁబట్టి తనకు పాదసంవాహన మొనర్చుదాసునిగా చేసికొని యిల్లు గుల్లఁజేయించు స్వభావముగలది కదా! అందులో నికయిల్లేపట్టక పెల్లుగా స్వతంత్రతను వహించినవానిని బొంగరమువలె త్రిప్పుటలో వింతయేమున్నది? మన వేమన్నగారు మామూలు ప్రకారమొకనాడు తాను ప్రేమనిధానమని యెన్నుకొనుచున్న వేశ్యయింటికిఁ బోఁగా నాపె యతివినయ వినమితయై చేరవచ్చి "నాముద్దు నొకదానిని చెల్లింపవలయును, అట్లుచేసిననే నేను జీవించెదను, లేకున్న లేచనిపల్కి గట్టి

గాఁ జేసెదనని వేమన్న మాఱుపల్కెను. అదియును "మీవదినెగారు అగు నరసాంబారాణిగారు ధరించెడి యాభరణములన్నియు నాకు గావలయును నేను వానిని ధరించికొందును మీరు నాసంతసము నొందెదరు. తెచ్చి యీయుఁడ"నెనఁట. వేమన్నయువల్లెయని వెడలిపోయి తనవదినెగారి నడిగెనఁట. సకలసద్గుణనికురుంబయగు నానరసాంబ మఱుఁది మాటలను విని యెల్లైనను విషయలంపటత్వము నీతనికిఁ బోఁగొట్టఁ దలఁచి తన ముక్కుననున్న బులాకి తప్ప తక్కినసొమ్ముల నన్నిటి నిచ్చెను. వేమన్నసంతుష్టుఁడై వాటినిఁ గొనిపోయి వేశ్యకిచ్చెను. అదియును నానగలతో నలంకరించికొని బులాకి లేకుండుటఁ గని అది కావలయునని పట్టుపట్టెనఁట. ఆపల్కులను విని వేమన్న వేశ్యయం దించుకరోసి మోహపాశమును ద్రెంపలేక ప్రయత్నించెదనని కోటలోనికిఁ జని వదినెగారిని యడుగ నోరురాక చింతతోఁ బరుండి యుండగా నీవృత్తాంతము నెట్టులో దాసీలవలనవిని నరసాంబారాణిగారు స్వయముగా వచ్చి 'యేమి నాయనా! విచారముతో నున్నట్లున్నది' అనియడిగెను. వేమన్నయును తనవిషయలంపటతను నిందించికొని యున్నదున్నట్టులు చెప్పెను. ఆమెయు నాతఁడొక్కించుక దారిలోనికి వచ్చియుండుటను కనుఁగొని విషయములపై రోఁత పుట్టింపఁదగు సమయమిదియే యగు ననుకొని ఈ

భాగ్యమున కింతగా విచారింపవలెనా లే లెమ్ము! ఇచ్చెదను. దీసికొనిపోయి నీయిష్టముఁ దీర్చికొనిరమ్ము కాని నాకు నీవొక విషయమున ప్రమాణమును చేయుము. ఈయలంకారము నావెలయాలు ధరించికొన్న తఱువాత దానిని నగ్నను కావించి ప్రతియవయవమును చక్కగా పరికించి విశేషముల నాకు చెప్పవలయును అని పలికి ప్రమాణమును చేయించికొని వేమన్న నంపెను.

పిమ్మట వేమన యత్యంతము కుతూహలావిష్టుఁడై ఆవారాంగనగృహాంగణముఁ బ్రవేశించి దానికొసఁగి యలంకరించికొను మనియెను. అదియును లేచి లేనిముసిముసినగవుల నగుచు అలంకరించికొని యెదుటనిలచెను. వేమన్న తత్‌క్షణమే దానిని విగతవస్త్రఁగావించి పరికించిచూచి యసహ్యతఁ జెందెనట. ఇదియే మన వేమారెడ్డిగారు వేమనయోగిగా మారిపోవుట కంకురార్పణము చేసినసమయము. అప్పుడు వేమన విషయవాసనలఁ దెగడి "ఇన్నిదినములు వ్యర్థుఁడనై ఈముఱికికూపములోఁ బడియుంటినే గానితరణోపాయముఁ గానలేకపోయితినిగదా ఛీఛీ నిష్ప్రయోజకుఁడను" అనినిందించికొనుచు మితిమీరిన విచారముచేత ఇంటికిఁజని యెవ్వరికి నగుపడకయుండ నొకగదిలోఁ బరుండెను. భోజన సమయమునకు వేమనరానందున నరసాంబగారు

వెదకించి యెచ్చటను గానక యింటిలో వెదకి యొక గదిలో నొంటరిగా ముసుగు నిడికొని పరుండిన వేమన్నను లేపి తోడుకొని పోయి భుజింపఁ జేసెను. ఆదినము మొదలుకొని వేమన వేశ్యయింటికి బోవుట మానుకొని యుండుట నెఱింగి నరసాంబగారు మఱిల మఱఁదిని విషయములవంక ద్రిప్పి గృహస్థధర్మావలంబినిగాఁ జేయఁ దలంచి వేమన్నకు "మీయన్నగారు నాకుకొన్ని నగలను చేయింపఁ బూనుకొనియున్నారు. వానిని మననగరిలో కుందనపు పనివాండ్రగు నభిరామయ్య లక్ష్మయ్య యను గంసాలురు చేయుటకు ప్రతిదినమును వచ్చుచుందురు. నీవు ఊఱకయే యుందువు గనుక బంగారము పాఱుపోకుండ నచ్చటనుండి పనిచేయింపవలయును" అని యాజ్ఞనిచ్చెను. వేమన్నయును అట్లేయని తమవదినె చెప్పిన చొప్పున ప్రతిదినమును కుందనపు మందిరమునకు బోయి కూర్చుని వారు చేయునగలు బంగారము మొదలగువానిని జాగ్రత్తతో బీఱువోకుండ కనిపెట్టుచుండెను.

అభిరామయ్యకథ.

కులముచే కంసాలియయ్యును అభిరామయ్య మంచి యాచారసంపన్నుఁడు నిహాపరములపై శ్రద్ధకలవాడును కృతజ్ఞుఁడును విశ్వాసోచితుఁడగు పనివాఁడునై యుండెనే కాని ఇటీవలివారివలె లేనిపోని పిచ్చి వేషముల

పైని వేసికొనిన దంభగుణప్రధానులగు కొందఱిలోఁ జేర్పఁదగినవాఁడు కాఁడు. అతఁడు ప్రతిదినమును నగరివారిసొమ్ములను జేయుటకు నియతముగా సూర్యోదయమునకు రావలసియుండెను. 'కాని జాము ప్రొద్దెక్కునప్పటికి కర్మశాలకు వచ్చి చేరుచుండును. అతని తమ్ముఁడగు లక్ష్మయ్య మాత్రము ముందఱగా చనుదెంచి పనిని చేయుచు "అభిరామయ్య యేడీ?" యని తన్నధికారులడిగిన యెడల 'ఈపాటికి వచ్చుచుండును. స్నానమును జేయుచున్నాఁడు.' అని ఏవో కొన్ని కారణములను వారి మనంబులకు నచ్చునట్లు చెప్పి తనసౌభ్రాత్రమును వెల్లడించుచుండెడివాఁడు.

ఇట్లు జఱుగుచుండ మన వేమనగారి కార్యదర్శిత్వము ప్రారంభమైనది మొదలుకొని యభిరామునిపై పూర్వముకన్న మిన్నగా నధికారశకట మితరుల ప్రోత్సాహము లేకయే పఱుగిడ నారంభించెను. 'ప్రతిదినమును ఆలస్యమేనా? పోనీ! ఒక్కరోజు కదాయని చూచినకొలఁదిని యధికమగుచున్నది ఇట్లయిన నోర్చుటలేదు జాగ్రత్తగా వచ్చుచుండుము' అని యొకదినమున వేమన కోపారుణితవదనుఁడై పల్కెను. అభిరాముఁడందులకు మనంబులో చాల కష్టమునొంది 'చిత్తము చిత్తం' మని మాఱుపల్కెను. అవశజీవిక గలవార లింతకంటె నెక్కువ నేమని చెప్పఁగలరు? ఆరోజు గడచినది. మఱునటి దినము

నుండి యభిరామయ్యా నియతముగా సూర్యోదయమునకే వచ్చుచుండె ననుకొందురా? లేదు లేదు. మఱల యెప్పటియట్లే జాగుచేయుచుండెను. కొంత కాలము తఱువాత "చెప్పిననుకూడ తనయిచ్చవచ్చినట్లేచేయుచుండుట" వేమనను సరిగా గూరుచుండ నిచ్చినది కాదు. కావున మునుపటికంటె మిక్కిలిగా నాగ్రహించి పలికెను. ఆమాటనువిని యభిరామయ్యా మనస్సులో నెంతటివిచారమును తెంపును బొందెనో గాని లేచి చేతులం గట్టికొని "మహాప్రభూ! జననమునుండియును దేవరయన్నోదకములచే పెఱిగిన మేను లియ్యావి కావున నొకప్పుడైనను తమయాజ్ఞ నిసుమంతనైన నతిక్రమింపజాలము. కాని యీ తమనౌకరు ప్రతిదినమును స్నానము సంధ్య జపము తపము మొదలగువానిని ఆచరించికొనవలసియున్నది. అందుచేత నాలస్యమగును. కాన జాముప్రొద్దగునప్పటికి గానిరాఁజాలను. క్షమింపవలయును." అనిపలికెనంట! వేమన్నయు నందులకు కినిసి "నగరిపనికి నిష్ఠ లడ్డమువచ్చునా? నీకర్మములను ముందుగానే తీర్చికొని మేము చెప్పినట్టులు ప్రతిదినమును నియతసమయమున వచ్చి పనిఁజేయకతప్ప" దని చెప్పి వెడలిపోయెను. ఈసంగతి ఎట్లో వేమన్న యన్నగారు విని "కొంపలవెంట దిఱుగు కోనంగి దాసరికంటెను కుటుంబియై గుణియై దైవభక్తిగల

యభిరామయ్యయే మే" లని పల్కెనంట. వేమన్న చెప్పినప్రకారము అభిరామయ్య రాక యెప్పటి యట్టులె యాలస్యము చేయుచుండెను. దీనిని చూచి వేమన్న ఇన్నిమారులుచెప్పినను ఇతఁడుమాటనులక్ష్యముపెట్టినవాఁడుకాఁడు. మనమిచ్చుధనము కంటె గూడ సమూల్యమైన వస్తువు నితను సంపాదింప బూనెను కాఁబోలునేమొ. అయినను ఎంతనిష్ఠ గలవానికైన నింతయాలస్యమా? రేపు దీనినెట్లయినను కనుగొనవలయు నని నిశ్చయించికొనెను?

మఱునాఁడు వేమన రెండుమూఁడు గడియల రాత్రి యుండగనే లేచి యభిరామయ్య విషయమును సంపూర్ణముగా గనిపెట్టుటకై యతనియింటి యొద్ద చేరి ఆసమీపమున నున్న చెట్టుపై గూర్చుండి యుండెను. కనికనచీఁకటియుండగా నభిరామయ్య నిద్దుర లేచి చెంబుచేతఁ బట్టుకొని వీరభద్ర విజయము మున్నగు స్తోత్రపాఠములను చదివికొనుచు కాల కృత్యములనిర్వర్తించుకొనుట కూఱికి బయల నున్న కొలనుఁ జేరి పాదప్రక్షాళనమును ముఖశుద్ధినిచేసి స్నానముఁ జేసికొని బట్టల నుదికి యారవైచికొని ఆబట్టలను గట్టికొని చేరువనున్న పూవులతోఁటలోని కేగి చేతిచెంబునిండ పూవులను కోసికొని కొండ కభిముఖుఁడై పోయెను.

ఇట్లు పోయిపోయి యచ్చటగుహాలో గూర్చుని

యోగము నవలంబించి యున్న లంబికాశివయోగిని దర్శించి సాష్టాంగముగా దండము నిడి చేతులఁ గట్టి కొని నిలువఁబడెను. ఇంతకు ముందే వెనువెంటవచ్చుచున్న వేమన్నయును అభిరామయ్యకుఁ గనుపడక యుండునట్టులు సమీపమునన్ను చెట్టుచాటుననిలిచి యోగియొక్కయు నభిరామునియొక్కయు సంభాషణములను వినుచుండెను. ఇంతలో సమాధినుండి మఱలి యాలంబికాశివయోగిగారు, "నాయనా! శిష్యా! చాలకాలమునుండియును బత్తితో మాకు పరిచర్యలను సేయుచున్నావు మేమును నీయంతరంగమును మిక్కిలి జాగ్రత్తతోఁ బరీక్షించితిమి, నీవిప్పు డుపదేశము నొందుటకు తగిన యోగ్యత నొంది యున్నావు మాకునిచ్చటి నివాసకాలమును ముగియ వచ్చినయది కావున రేపటిదినము నీకుపదేశము నొసంగ దలఁచియుంటిని, ఎన్నిపనులున్నను రేపు తప్పక రావలయును సుమా?" యని పలికి మఱల ధ్యాన స్తిమితలోచనుఁ డయ్యెను.

అభిరామయ్యయును మఱల యోగికనులు దెఱచునంతకునుండి సెలవుగైకొని కృతార్థుఁడనైతిని కదా యనిసంతసించుచు మఱలు లోపలనే వేమన్న యాతనికి తెలియకుండునట్లుత్వరగా వెనుకకుమఱలి దుకాణముఁజేరి కూర్చుండియుండెను. అభిరామయ్యయును పిదప మెల్లగావచ్చెను వేమన్నగారు మఱలయెప్పటి

యట్టులు మంగళాష్టకములఁ బఠించి వెడలిపోయెను. అభిరాముఁ డెప్పటియట్టుల వానినన్నిఁటిని శాంతుఁడై విని యూఱకయుండెను. వేమన యిప్పుడీ వెళ్లుట నేఱుగా తమవదినెగారియొద్ద కేగి యామె కాళ్లపై వ్రాలెను. ఆమెదీవించి లెమ్మని యాతని బలికెను. "అమ్మా నీవు మాతృసమానవు, నామనవి యొక్కటి యున్నది దానిని నీవు తీర్పవలయును. బిడ్డలకోర్కులఁ దీర్పని తల్లులు గూడనుందురా? నీవు నేను కోరినట్లు చేసెదనని చెప్పిననే మీకాళ్లనుండి లేచెదను. లేకున్న లేవను కాన చేసెదనని చెప్పు"మనియెను. ఆమెయు నట్లేయని పల్కెను. 'రేపటియుదయమున సూర్యుఁడుదయింపకమున్నె అభిరామయ్యదుకాణములోనికివచ్చి రెండుజాములవఱకు పనిచేయునట్లు మాయన్నగారిచేత నాజ్ఞ యిప్పింపవలయును.' అనివేమన్న కోరెను. "నాయనా? బీదవాఁడభిరాముఁడు సాధువుకూడను వానికి మిక్కిలిమనస్సునొచ్చునట్టులు చేయకూడదు నీవు ప్రతిదినమును నాతని త్వరపెట్టుచున్నందుకే యాతని కింతవఱకు నొచ్చియుండును, అయినను దానివలన నీకు కలుగుఫలముఁ జెప్పుము చేయించెద"నని పల్కు నదినెగారి మాటల కడ్డమై వేమన్న "నాయుపయోగమును తఱువాత జెప్పెదను" అని పల్కి ఆమెవలన వాగ్దానమును తీసికొని వెడలిపో

యెను. నరసాంబయును ఆరాత్రి ప్రభువు భోజనమును చేసి సరసములందుండునప్పుడు మెల్లమెల్లఁగా దగ్గఱఁజేటి బంగరుకమ్మ నొకదానిని చూపి "దీని జతదిపోయినది దీనిమాదిరిది నాకుతేపే కావలయును, దేవరతలఁచిన కొఱఁతయేమి? కావున నభిరామయ్యను రేపుతెల్లవాఱకముందే యిచ్చటికివచ్చి దుకానము తెఱచి రెండుజాములలోఁగానే సిద్ధము చేయులాగున నాజ్ఞాపింపవలయును" అనికోరెను. ప్రభువునట్లులే యనిపలికి వెంటనే యభిరామయ్యను బిలిపించి రాణిచెప్పిన చొప్పుననే ఖచితముగా నాజ్ఞనిచ్చి యంపివైచెను. అభిరాముఁడింటికిబోయి విచారసాగరమగ్నుఁడై దరిగానక కొట్టుకొనుచుండెను.

'ఎన్నిరోజులనుండియో మేఘోదకాకాంక్షియగు చాతకపోతకముపలె నోరుదెఱచికొని ఎప్పుడు సిద్ధునియనుగ్రహముకలుగునాయని యెదురుసూచుచుండ నేటికయ్యదిఫలోన్ముఖమయ్యెను పూర్వకృతకర్మమాహాత్మ్యముచేత గాబోలు విముఖమైపోవ గతిపట్టినది. ముందునూయియును, వెనుకగోయియును కదా? ఎట్టులు చేయుదును, జీవికను వదలుకొందునా? బ్రదుకుటయెట్లు? పోనీ యోగియుపదేశమునే వదలిపెట్టుదునా? బ్రదికి ప్రయోజనమేమి కలదు?

అని విచారమునొంది ఎట్లైనను కాని "బ్రదికియుండిన శుభములు పడయవచ్చు" ననురీతిని మతినిసమాధానము చేసికొని మఱునాఁడు రాజభవనమున కుందనపు పనిచేయఁ బోవుటకే నిశ్చయించికొని భోజనము చేసిపరుండెను కాని నిద్దుర యెట్లుపట్టఁగలదు, ఎన్నిరోజులనుండియో చేసినకృషి, నిండిన చెరువునకు కట్టతెగఁగొట్టినట్లుగా నొక్కదినములో పల వ్యర్థమైపోవును కదా యనుచింత, "కనులు మూసికొని నిద్రింపవలయు" నని యనుకొను నాతని నుఱ్ఱట్టులూపుచు ఎన్నిఁటినో పెక్కులను చిక్కులను బెట్టి కలవరము నొందించుచుండెను.

వేమన్నయును మఱుదినము పెందలకడనే లేచి యభిరామయ్య బోయిన త్రోవచొప్పుననే పోయి యాకొలనిలోనే స్నానము నాచరించి కొని పూవుల తోఁటలోని పూవులను కోసికొని పర్వతపుగుహలో బ్రవేశించి శివయోగిసన్నిధిని చేరి అభిరామయ్యకంటె నయిదారుమడుఁగు లెక్కువబత్తిఁ గనఁబఱచుచు పూలచెంబుఁదోసిలిలో నుంచికొని యోగియొక్క దయార్ద్రకటాక్షవీక్షణమునకై వేచియుండెను. యోగియును కొంతసేపటికి కనుల విప్పిచూచి ప్రతినిత్యమునువచ్చెడుపురుషుఁడుగాక నేఁడు క్రొత్తవిగ్రహమునిలచియుండుటఁ గనుఁగొని "ఎవరురా

నీవు?" అని యడిగెను. వేమన్న వినయసంభ్రమములు ముప్పిరిగొనగ "చిత్తము స్వామీ! దాసుఁడను. అభిరామయ్యగారి శిష్యుఁడను. వారు తమయాజ్ఞ ప్రకారము రానెంచియుండఁగా "ప్రభువులవసరమని చెప్పి యొకపనిని యొప్పగించిరి. కావున వారు రాలేక తమకు పూజాసమయము అతిక్రమించునో యేమొ యని నన్నుఁబిలచి పూవులు సమర్పింపఁ బంచిన, వచ్చినవాఁడను" అని పలికి నమ్రుఁడై నిలువఁబడి యుండెను.

యోగి యామాటలను విని "మంచిది పూలనచ్చటనుంచి" వాఁడు వచ్చుచున్నాఁడెమొ! కనుగొను మనిపలికి కనులుమూసికొనెను. కపటియగు మన వేమన్నయును ఇటునటుఁ జూచి యచ్చటనే నిలువఁబడి యుండెను. మఱలకొంతసేపు అయినతఱువాత కనులువిప్పి యోగి "ఏమిరా! యిచ్చటనే యుంటివా? వచ్చుచుండెనేమొ చూడు మని యంటినే చూచితివా? చూడు మనిపలికెను. మఱల వేమన్నయును క్రిందటిపర్యాయము వలెనే పది పండ్రెండడుగులు గుహదాటి వచ్చి రెండుమూఁడు నిమేషములు పరికించిన వానివలె యాలస్యముచేసి మరల గుహలోనికి పోయి "స్వామీ! వారింకను రాలేదు. చూడగా వారు వచ్చునను జాడయైనను కనుపట్టుట" లేదని విన్నవించి చేతులు కట్టికొని నిలువఁబడి యుండెను. యోగియును "ఇఁకనభిరాముఁడు రాఁడని" నిశ్చయించుకొని వేమన్ననుజూచి "వాఁడు పరమదరిద్రుఁడురా? ఈనఁగాచి నక్కలపాలు జేయుచున్నాఁడు పోనీ నీవైననువచ్చితివి గదా. చాలును, రారార" మ్మని చేరఁబిలిచి శ్రోత్రమున తానుచిరకాలమునుండి సంపాదించి జపించిపునశ్చరణఁ జేసిసిద్ధినొందించుకొనిన "చింతామణి" మంత్రము నుపదేశించి తనయోగదండముతోటి నాలుకపైని బీజాక్షరములను వ్రాసి, "పోయి నీగురునితో కలిసికొనియాతనిదయను సంపాదింపుము కృతకృత్యుడవు కాఁగలవు. పొమ్ము" అనిపలికి చూచుచుండగనే యచ్చటివాఁడచ్చటనే యంతర్ధాన మయ్యెనఁట—

చెట్టువేసినవాఁడొకరుఁడు ఫలమున నుభవించువాఁడు వేఱొకఁ డన్నట్టులైనది మనయభిరాముని సమాచారము. కానిండు. తఱువాత వేమనచరితము నఱయుదము. ఏమనిచెప్పవచ్చును. ఆమంత్రపు మహిమను! డొక్కచీఱినను ఒక్కయక్షరమునైన నెఱుఁగని మన వేమనకు,ఆమంత్రమాహాత్మ్యము వలనను, బీజాక్షరముల ప్రభావాధిక్యతచేతను, తత్క్షణమే వేదవేదాంగాదిసమస్తవిద్యలును వానివానియంతరార్థములును అందలిసారములును, ఆసారముచేత నెఱుఁగదగిన, యుపనిషన్మతప్రతిపాద్యుఁడైన యీశ్వరుని విగ్రహమును, చక్షుఃప్రీతిఁజే

యుచు ప్రత్యక్షములై భాసిల్లిన యవి ఒక్క వేద
వేద్యమగు నధ్యాత్మవిద్యమాత్రమే గాక ఎన్ని
యో యుగములు గురుశుశ్రూషలఁజేసి తదనుగ్ర
హమునను స్వానుభవమువలనను తెలియఁదగిన లోక
తంత్రములన్నియును బోడకట్టినవి. ఇంతయేల వేమ
న్నకు తత్త్వోపదిష్టుఁడై నపిమ్మట దెలియనిమతధర్మము
లుగాని రాజనీతిగాని ప్రజాతంత్రముగాని పారలౌకి
కానుసంధానమగు నధ్యాత్మవిద్యగాని భూతభవిష్య
ద్వర్తమానకాలములలో నెచ్చటనెప్పుడైన జఱిగిన
జఱుగగల జఱుగుచున్న సమాచారములలోఁగాని
తెలియనివి యెక్కడను లేకుండెను.

వేమన్నకు విద్యాసాక్షాత్కారమైన యట్టులే
కృతఘ్నతాభయ సాక్షాత్కారము గూడ కాఁజొ
చ్చెను. కావున చాలవిచారపడి వెనుకకు మఱలివచ్చి
దుకానములో నింకనుపనిచేయుచునే కూఱుచున్న
యభిరామయ్యను చేరవచ్చి యాతని చుట్టునున్న
నంగడి పనిముట్లను దూరముగా బాఱవైచి సాగిలఁ
బడి యభిరామయ్యపాదములను గట్టిగాఁ బట్టికొని
"మహానుభావా! క్షమింపవలయును. మీయెడ
గొప్పతప్పు నొనరించితిని. మీదాసుఁడను గాన
నేనుచేసిన తప్పును క్షమించితినను నంతవఱకు మీ
పాదములను విడువను." అనియెను. అభిరామయ్య
యును వెలవెలబోయి "ఇదియేమి" అని నయభయ

ములు దోప "లే లెం"డని పలికెను. వేమన్న క్షమిం
చితి నని యనునంతవఱకును మీపాదములను విడువ
ననెను. అభిరామయ్య "మీరు ప్రభువులు క్షమించు
టకు నేనెవ్వఁడ" ననిపలికెను. ఇట్లువిడువనని వేమన్న
యును లెండని యభిరామయ్యయును వాదించు
చుండగా నింతలో నాసమాచారము నాలుగుదిక్కు
లకును బ్రాకి రాజుగారు కూడ నచ్చటికే వచ్చుట
తటస్థించెను. చిట్టచివఱకు అందఱుజేరి ఎట్లో యభి
రామయ్యగారి చేత క్షమించితి ననిపించిరఁట! వేమన
యంతట కాళ్లను వదలిపెట్టి చేతులను కట్టికొని
మొదటనుండి తానుచేసిన పనియును అభిరామ
య్యను మోసపుచ్చుటయును శివయోగిగారు తన
కుపదేశించుటయును మున్నుగా నంతయును చెప్పి
వైచెను. అందఱు నాశ్చర్యాంబునిధి మగ్నులైరి.
అభిరామయ్య భరింపరాని చింతచే స్తబ్ధుఁడయ్యెను.

కనుఁగొనలశ్రుకణపూరితములుకాగా పెదవులు
దడదడమని యదరుచుండ నేమియోమాటలాడ
దలంపుగలవానిబోలి యున్న యభిరామయ్యవైపు
మన వేమన మఱియొకమారు చూచెను. "అభిరామ
య్యా! ఇంకనునన్నుక్షమింపనే లేదా? నేనుపశ్చాత్త
ప్తుఁడనై నీఱగుచున్నాను. అయినను నీయందింతటి
ద్రోహము నొనర్చుటవలన నేనధికముగానే శిక్షింపఁ
బడవలసియుండు ననుట నిజము. నేనిట్లుపదేశము

నొందుట స్వప్రయోజనాకాంక్షచేత కాదు. ధనార్జన బుద్ధిచేతఁ గాదు. ధనములలోనికెల్ల నుత్తమధనమై మనలనిర్వురను మోక్షార్హులనుగా నొనర్చి యద్వితీయమై యనశ్వరమై కల్పాంతస్థాయియగు బ్రహ్మముతో కైవల్యము నొందించుటకే నేనిట్లు చేసితిని. దీనివలన నీకునునాకును తరణోపాయము ఘటిల్లును. అజరామరణమును ననంతఫలదమునగు యశఃకాయము దీనిచేతనే మనయిర్వురకు లభింపఁగలదు. శాశ్వతమగు కార్యము దీనివలనచేకూర్చెదను. ఎట్లనియనియెదవా వినుము అభిరాముఁడను నామమాదియందు నటు పైనినాపేరును గలసి వచ్చునట్టులును ఆంధ్రదేశములోనిజనులు "వీరుపండితులు వీరుపామరులు, వీరుజ్ఞానులు వీరజ్ఞానులు, వీరుబ్రాహ్మణులు వీరన్యులు" అనుభేదమొకించుకయైనను లేక ఈజాతి యనక యెల్లవారును ఇప్పు డప్పు డనక భూతకాలమునను, వచ్చుకాలమునను, రాఁబోవుకాలమునను ఈతెగయాతెగయనకుండ స్త్రీలు బాలురు వృద్ధులు మున్నగువారు సర్వులును ఎల్లప్పుడును స్మరించునట్లుగా—"విశ్వదాభిరామ వినురవేమ!" యను మకుటముతో నీతి, మత, జాతులఁ దెల్పునదియును. భుక్తిముక్తుల నిచ్చునదియును. రక్తివిరక్తుల నొసగునదియు నగునొకప్రబంధమును కొన్నివేలపద్యములతో వెలయించెదను. ఇదిగో యంజలి పట్టితిని

ఖేదమునొందకుము, మోదమునొందుము, ఆగ్రహింపకుము, అనుగ్రహింపుము, శపింపకుము, దీవింపుము, నన్ను నీశిష్యునిగాఁ బరిగ్రహింపుము 'దాసుని తప్పులు దండముతోసరి' యనెడిమాట కర్థమును కలుగఁజేయుము" అనిదీనదీనుఁడై దయారసము చిప్పల నమేయవాగ్వైఖరిని యఖండజ్ఞానరూపియై వేమన మఱల పలికెను.

అభిరాముఁడు "అయ్యా! మీవలన నిసుమంతయును దోసఁగు లేదు. 'దరిద్రుడు తలఁగడుగగా వడగండ్లవాన కురిసె' నన్నట్టులు నాదురదృష్టముచేతయట్లు జఱిగినదే గాని వేఱుగాదు. బ్రహ్మ మనుజుని ముఖమున నెన్నిబంతులు ఎన్నియక్షరములను వ్రాసెనో అన్నియును వ్యర్థములు కావు. నేనదృష్టహీనుఁడను కనుక నాకుఁ దగిన ఫలము లభించినది. మీరు అదృష్టశాలురు గనుక ఆయోగి చరమావస్థలో బ్రహ్మవిద్యోపదేశమును బడయఁగలుగుట సిద్ధించినయది. వేయిజన్మములనైన నార్జింప వలనుపడని పరమాత్మసాధకమగు బ్రహ్మవిద్య అనాయాసముగా నొకనిమిషములో సిద్ధించుటకంటె యదృష్టమేమి కావలయును. దీనికెవ్వఁ డధికారియో? ఏది యెవ్వని సొత్తో అదివానిదగునే కాని ఇతరుని దగునా? కావున చింతనొందకుఁడు నాకుమీపైని ఇసు

మంతయు నాగ్రహము లేదు." అని హృదయము చిక్కఁబట్టి పలికెను.

"నీవతిశాంతుఁడవు యోగ్యుఁడవు. నాకింతటి మహోత్కృష్టత నొసంగిన కరుణార్ద్రమూర్తివి. నిన్ను నేనేమని వర్ణింపగలవాఁడను. నేనునీయెడ ద్రోహము చేసితి ననుటనిజము, ఇంతటిదోషమునకు నేనొక పరిహారమును తెలిసికొంటిని. అయ్యది ప్రాయశ్చిత్తములలోని కెల్లమేటి అదియెయ్యది యనియెదవేమొ? అదియే నేనుముందుచెప్పిన గ్రంథనిర్మాణము, దానివలన లోకంబులకును లోకులకును జ్ఞానము చేకూరును. కుత్సితమతములు రూపడఁగి పోఁగలవు. అందు మనయిద్దరిపేళ్లును వెలయఁగలవు. ఇఁక నాకనుజ్ఞ నీయ వేడెదను." అనిపలికి యభిరాముని చేత ఈషద్వికసిత నేత్రాంచలప్రసారముల ద్వారా సెలవుగైకొని అదిమొదలుకొని ఈవేమనగారు చివర "వేమ!" "అభిరామ వేమ" అని వచ్చునట్లుగా గ్రంథనిర్మాణమును చేయఁబూనికొనిరఁట; ఇది వేమనగారు గ్రంథము చేయుటకు కారణమునుగా మనవారలు చెప్పెడి యొకకథ, ఇందలి సత్యాసత్యనిర్ణయమునకు పాఠకులే ప్రమాణభూతులు కావున దీనినిగుఱించి విశేషముగాఁ జెప్పనక్కఱలేదు అని తలంచుచున్నాము.

ప్రస్తుతకార్యము.

ఇప్పుడు బజారులో ముద్రాపకులు కొందఱు ముద్రించి విక్రయించుచున్న "వేమనపద్యములు" మున్నగు పేరులుగల వేమనగ్రంథములలో చాల చిత్రములగు మార్పులు కలుగుచున్నవి. అట్టిమార్పులను చేయుచుండుట ఒకరికంటె ఒకరు పద్యముల నెక్కువ గూర్చితిమని ప్రతిష్ఠ నొందుటకో? లేక కనఁబడిన ప్రతిపద్యమునకు కర్తృత్వము నారోపించి వేమనయెడలఁ దమకున్న నద్భుతకృతజ్ఞతను వెల్లడించు నుద్దేశముతోనో ఏమొ చెప్పఁజాలము కాని సుమతిశతకము మున్నగు గ్రంథములనుండి రమణీయములని తోఁచిన ప్రతిపద్యమునకును చివరపాదమున నుండు "సుమతీ, కుమారీ" మున్నగు పదములను తీసివైచి "వేమా" అని కూర్చి కొన్నిపద్యముల నధికముగాఁ జేర్చి సంఖ్యాపూరణమును జేసిరి.

ఇఁకగొందఱు అసలు బంగారమునకు బదులుగా నిర్మించిన గిల్టువలె వేమనపద్యమునకే యొక్కొక్కదానికి యొకటిరెండు నాల్గైదు వఱకును నకళ్లను కల్పించి గ్రంథసంఖ్యను పెంచి పెద్దదానిని చేసిరి. మఱియును గొందఱు "తమది కొంతయును త్రాళ్లపాకవారిది కొంత" యనునట్టులు వేమనయచ్చ టచ్చుట సత్యప్రతిపాదమునకై గావించిన పరిహాస

పూరితములగు పద్యముల నడుమ తమతమ యిష్టము వచ్చినట్టులు చార్వాకమతావలంబకులై నిందాదుల బోధించు పద్యములఁ జేర్చిరి. ఇఁక తక్కినవారు మన మేల యూఱక యుండవలయు ననియో యేమో కాని "తెలిసీ తెలియని మిట్టవేదాంతపు గుట్టలను" చేర్చి పైవారికి తోడ్పడిరి.

లోకము సాధారణముగా గతానుగతికము. ఇట్టులు ఈమన వేమన శతకమున నితరులు స్వకపోల కల్పితముగాఁగాని యితరగ్రంథములలో నుండి ఎత్తి కూర్చిరి అని గాని యనినచో నమ్మకపోవచ్చును, కావున నట్టివాని కొకటి రెండింటి నుదాహరణముల నీక్రింద బొందుపఱచుచున్నాఁడను. భద్రభూపాలుఁ గని నామాంతరముగల బద్దెనరేంద్రునిచే రచింపఁబడి మనపల్లెటూళ్లలో మొన్నమొన్నటి వఱకు పిల్లలచే గంఠపాఠము చేయింపఁబడుచున్నట్టి సుమతిశతకములో.—

"గడనగలమగని జూచిన
నడుగులకును మడుగు లిడుదు రతివలు తమలో,
గడనుడుగు మగనిఁ జూచిన
నడపీనుగ వచ్చెననుచు నగుదురు సుమతీ."

అని కలదు.

ఈపద్యమును వేమనగ్రంథములో.—

"గడనగలమగనిజూచిన...వచ్చెననుచు నగుదురు వేమా."

[illegible]ర్చిరి.

ఇట్టివి పెక్కులు గలవు. ఇఁక వచ్చినపద్యములే మఱలి వచ్చుట కుదాహరణము నిచ్చుచున్నాను.

"ఆడి తప్పువారి యభిమానహీనులు"

అని యొకపద్యము గలదు.

దీనిని తలను మార్చుచు

"పలికి తప్పువాఁడు" యనికొన్ని మాఱులు, "ఆడితప్పువాఁడు" యని మఱి కొన్నిమాఱులు పెక్కురీతులగా వారివారియిష్టానుసారముగా కూర్చిరి. ఇఁక కృత్రిమముల కుదాహరణము. దీనినే మాయ బంగారమందురు.

ఉదాహరణము.—

"కాశికి జనువాని కర్మ మేమనవచ్చు"

అని యొకపద్యము గలదు.

దీనికి.—

"కాశికి జనువాని కష్ట మే మనవచ్చు"

అని కొన్నిఁటిని,

"కాశిపోవలె నని గంతగట్టగ కేల"

అని మఱికొన్నిఁటిని,

"కాశి కేగునట్టి కష్ట మే మనవచ్చు"

అని కొన్నిఁటిని కూర్చియుండిరి.

పద్యములను మాత్రమే కాక భావైక్యముఁ జెందినవి కూడ పెక్కులు గలవు. మొత్తముమీఁద నిట్టివీగ్రంథమున దాదాపు వేయిపద్యములవఱ కున్నవి. ఇట్టు లీగ్రంథము మొదట శతకమనఁబడి, క్రమముగా గొన్నినూఱులై వ్రాయసకాండ్రచేత, గవులచేత, కవులచేతఁ జిక్కి ముద్రణయంత్రాధికారుల పాలఁబడి "ఇంతింతై వటుఁ డింతయై మఱియు దా నింతై" యన్నట్టులు రెండువేలు మూఁడువేలు నాల్గువేలు అయిదువేలు వఱకు పెఱిగి నభోవీథి నంటుచున్నయది.

పద్యములలో చాలవఱకు తత్త్వమార్గమును గంభీరభావముతో బోధించుచున్నందున, పండితులమాట నటుండనిత్తము పామరులకుమాత్రము బొత్తుగా తెలియుట లేదు. వీనులకింపగు నీపద్యముల యర్థముఁ దెలిసికొనినచో మానసములకు గూడ నింపుగలుగును గదా! కావుననే ఈవిషయమును గుఱ్తెఱింగినవారును చిరకాలమునుండి వంశానుక్రమముగా పెక్కుల సంస్కృతాంధ్రగ్రంథములను చక్కగ నచ్చొత్తించి యాంధ్రదేశమునకు మహోపకారమును చేయుచున్న శ్రీ వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారు వేమనపద్యములకు సులభశైలిలో తాత్పర్యమును వ్రాయించుచున్నారు. కావునఁ బ్రస్తుతము "ఈ వేమనపద్యములకు

షుమారు మూఁడువేలకు విషయ విభాగములతోటి తాత్పర్యమును వ్రాయుచు ముందుగా పాఠకలోకమునకు "వేమనజీవితము" అను నీచిన్నిపుస్తకమును అందించితిని. ఆంధ్రులందఱును శ్రీయుతులగు వావిళ్ల. వేంకటేశ్వరులుగారి మహోద్యమమునకు ప్రోత్సాహమునొసంగి శ్రీ వేమనయోగియందుగల కృతజ్ఞతను వెల్లడింపఁ బ్రార్థితులు.

పంచాగ్నుల. ఆదినారాయణశాస్త్రి.

చెన్నపురి:
వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారి
ఆదిసరస్వతీనిలయముద్రాక్షరశాలయందు
ముద్రితము.—1917.

ఆంధ్ర గ్రంథములు.

	ప్రతి 1 కి రూ.	అ.
భారతము, వచనము, 3 సంపుటములు ...	6	0
ఆంధ్రవచనభాగవతము, ద్వాదశస్కంధములు, శ్రీ శతఘంటము. వేంకటరంగశాస్త్రికృతము	6	8
సంగ్రహరామాయణము, శ్రీ శేషాద్రిశర్మకృతము	0	8
సంస్కృతనాటకకథలు, శ్రీ సీతారామశాస్త్రికృతము.	0	12
దశకుమారచరిత్రము, శ్రీ ఎనమంచితల. సంజీవరాయశాస్త్రికృతము ...	1	4
శివాజీచరిత్ర ...	0	6
శ్రీ రామానుజాచార్యచరిత్ర ...	0	2
శ్రీ శంకరాచార్యచరిత్ర, ప్రతిమతో ...	0	2
రామకృష్ణపరమహంసచరిత్ర ,, ...	0	2
బాలగంగాధరతిలకుగారిచరిత్ర ,, ...	0	2
దాదాభాయినౌరోజీచరిత్ర ,, ...	0	1
శ్రీ కరంచంద్ గంధి జీవితము ,, ...	0	2
శ్రీ గైక్వారుగారిజీవితము ,, ...	0	2
శ్రీ లాలాలాజ్ పతిరాయిజీవితము ...	0	2
శ్రీ గోపాలకృష్ణ గోక్లేజీవితము ...	0	2
అనిబిసెంటుచరిత్ర, ప్రతిమతో ...	0	1
వివేకానందస్వామి జీవితము,, ...	0	1
శ్రీ కృష్ణదేవరాయచరిత్ర ,, ...	0	2
స్వామిరామతీర్థజీవితము ...	0	1
శాలివాహనచరిత్ర ...	0	2
శ్రీ బుద్ధచరిత్రము ...	0	4

	ప్రతి 1 కి రూ.	అ.
సోదరినివేదితజీవితము ...	0	1
సూరతుకాంగ్రెస్సుఉపన్యాసములు ..	0	2
శ్రీ గైక్వారుగారి ఉపన్యాసములు ...	0	2
దక్కనుపూర్వకథలు, శ్రీ సీతారామశాస్త్రికృతము.	1	4
భోజకాళిదాసకథలు ...	0	12
మైరావణచరిత్ర, చక్కనికూర్పు ...	0	2
రేమక్కపగటిమక్కకథలు ,, ...	0	2
మర్యాదరామన్నకథలు ,, ...	0	2
పరమానందశిష్యులకథలు ,, ...	0	3
తెనాలిరామలింగనికథలు ...	0	4
తాతాచార్యులకథలు ...	0	6
నలుగురిమంత్రులకథలు ...	0	4
సత్యసేనవిజయము, శ్రీ కో. అనంతాచార్యకృతము	0	4
ఈసపునీతికథలు, క్రొత్తకూర్పు, 1-వ భాగము	0	6
డిటో 2-వ భాగము	0	2
షేక్స్పియర్ నాటకకథలు, సులభశైలి ...	1	4
అరేబియన్ నైట్సుకథలు, చక్కనికూర్పు ...	1	4
లార్డుక్లైవు జీవితము ...	0	6
శ్రీ గురుజాడ, శ్రీ రామమూర్తిగారి ఆంధ్రకవిజీవితములు	2	8
తారాభాయి, చక్కనినవల ...	0	12
ఆనందమఠ, నవల, నూతనముద్రితము ...	0	12
డిటో కాలికోబైండు ...	1	0
కపాలకుండల, నవల ...	0	12
దుర్గేశనందిని, సాధారణప్రతి ...	0	12
ఐవన్హో, మేలుప్రతి ...	0	6
మదాలస ,, ...	0	10

		ప్రతి 1 కి రూ.	అ.
సుజనరంజని, నవల	...	0	6
మనోహరి, టి. యస్. రామశాస్త్రిగారిది	...	0	12
టిప్పుసుల్తాన్, నూతనకవితాశైలిని అక్కిరాజు. ఉమాకాంతముగారిచే విరచితము	...	1	4
సీతారామము, తల్లాప్రగడ. సూర్యనారాయణరావు		1	0
రాజర్షి, శ్రీరవీంద్రనాథఠాకూర్ గారిబంగాలీనవలకుతెనుగు		0	12
ఉన్మాదని, నవల	...	0	4
రాధారాణి ,,	...	0	4
లీల ,,	...	0	4
నీతిచంద్రిక, చిన్నయసూరిగారిది	...	0	6
పంచతంత్రము, వచనము, సులభశైలి	...	0	6
క్షేత్రయపదములు, చక్కనికూర్పు	...	0	12
నీలగిరిపాటలు, శ్రీగురుజాడ. అప్పారాయకృతము.		0	6
అధ్యాత్మరామాయణకీర్తనలు, చక్కనిప్రతి, చిన్నసైజు		0	6
రామదాసచరిత్ర, చక్కనికూర్పు, మంచికాగితములు, ఇందు శ్రీరామదాసుగారి ప్రతిమగూడ కలదు.		0	8
విచారసాగరము, శ్రీజనార్దనచైతన్యకృతము	...	6	0
విచారచంద్రోదయము ,,	...	0	10
వాసుదేవమననము, వచనము, మంచిఅచ్చు	...	0	10
వెంకయ్యవ్యాకరణము	...	0	3
ఆంధ్రశబ్దచింతామణి, సటీక	...	0	6
బాలవ్యాకరణము, చిన్నయసూరిగారిది	...	0	12
ప్రౌఢవ్యాకరణము, శ్రీసీతారామాచార్యకృతము		0	12
అనంతసాగరము, బుక్కరాయసముద్రము చరిత్రలు		0	8
శబ్దార్థచంద్రిక, శ్రీమహాకాళి. సుబ్బారాయకృతి ఆంధ్రనిఘంటువు	...	2	8

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్సు,

102, ఎస్ప్లనేడ్, చెన్నపురి. లా.

శ్రీ మహాభక్తవిజయము.

ఇదివఱకు మన ఆంధ్రభాషలో సర్వాంగ సుందరమైన భక్తవిజయము ప్రకటింపఁబడియుండలేదు. ఇప్పుడే శ్రీపాద. సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే వ్రాయించి ఈ మహాభక్తవిజయమును ప్రకటించుచున్నారము. శ్రీశాస్త్రిగారి మృదుమధురమగు శైలి, ముద్దులుమూటగట్టుపదరచన, మనోహరమగు వర్ణనాక్రమము ఆంధ్రదేశీయులకు తెలియనివిగావు. ఈమహాగ్రంథమున భక్తిరసముపొంగి పొరలి పోవుచున్నది. ప్రతి 1-కి రూ. 3-8-0.

భారతరమణీమణులు.

ఇది శ్రీ శ్రీపాద. సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే వ్రాయఁబడినది. స్త్రీవిద్య నాదరించువారెల్లరును గౌరవింపఁదగిన గ్రంథము. ఇందు సావిత్రి, శకుంతల, దమయంతి, మీరాబాయి, చంద్రమతి, దుర్గావతి, లోపాముద్ర, అనసూయాదేవి, అరుంధతి, మీరాబాయి, సంధ్యావళి, కర్మబాయి, సుముఖి, సురభి, అసామాన్యమున్నగు స్త్రీరత్నముల చారిత్రలు చక్కఁగ వర్ణింపఁబడియున్నవి ప్రతి 1-కి రూ. 0-12-0

శ్రీ వివేకానందవిజయము.

ఇందు శ్రీ స్వామివారిజీవితము, యుపన్యాసములు విపులముగ వ్రాసి ప్రకటించినారము. ప్రతి 1-కి రూ. 1-8-0

పెద్ద బాల శిక్ష.

దీనిని చక్కఁగ పరిష్కరింపిం[illegible]నేక భూగోళచరిత్రాంశములు, పటములుఁజేర్చి మంచికాగితములపై పెద్దక్షరములతో ముద్రించియున్నాము. ప్రతి 1-కి రూ. 0-4-0.

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,

192, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.

END OF
TITLE